


నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం | 19 | జనవరి | 2024 | పేజీలు : 10




# వార్తలతో వెలుగునిస్తున్న సూర్య



- ప్రజల పక్షాన నిలుస్తున్న సూర్య దిన పత్రిక
- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- సూర్య క్యాలెండర్, సూర్య డైరీలను ఆవిష్కరించిన కలెక్టర్
- సూర్య డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించిన లీగల్ సెల్ కార్యదర్శులు




- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పని చేయాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- సూర్య క్యాలెండర్ , డైరీలను ఆవిష్కరించిన కమిషనర్

హనుమకొండ టౌన్, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యల పరిష్కార కోసం ప్రజల పక్షాన నేటి దిన పత్రిక సూర్య పని చేస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య 2024 క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, డిపిఆర్ఓ లక్ష్మణ్ రావుల చేతుల మీదిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్య దిన పత్రిక ప్రజా సమస్యలపై తన దైన శైలిలో వార్తలు అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తుందని మిగతా 2లో..

## ఐలోని మల్లన్న హుండీ లెక్కింపు

కోటి దాటిన ఐలోని మల్లన్న ఉండి గత సంవత్సరంతో పోలిస్తే రూ. 16 లక్షల 21369 అదనం



4లో

## సకల సౌకర్యాలు కల్పించాలి

- జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)
- గుర్రంపేట మినీ జాతరకు 15 లక్షలు మంజూరుకు హామీ... జాతర నిర్వహణపైఅధికారులతో సమీక్ష
- సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ భవేష్ మిశ్రా,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్: వన దేవతల దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) ఆదేశించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు నియోజకవర్గం భూపాలపల్లి మండల పరిధిలోని గుర్రంపేట శివారులో జరిగే మినీ మేడారం జాతర స్థలాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా లతో కలిసి పరిశీలించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెలను మంత్రి సీతక్క దర్శించుకున్నారు.జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గుర్రంపేట మినీ మేడారం మిగతా 2లో..



కొత్తకొండ వీరన్న సన్నిధిలో

## భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు

స్వామివారి గ్రామ పర్యటనతో ముగిసిన కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాలు



10లో..

# వార్తలతో వెలుగునిస్తున్న సూర్య








మొదటి పేజీ తరువాయి..

తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం, ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాంచ్ మేనేజర్, భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, ఐనవోలు రిపోర్టర్ కొట్టం కుమార్ రెడ్డి, స్టాఫ్ ఫోటో గ్రాఫర్ దండుగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పని చేయాలి
### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
### సూర్య క్యాలెండర్ , డైరీలను ఆవిష్కరించిన కమిషనర్

ప్రభుత్వానికి ప్రజల మధ్య వారిదిగా పత్రికలు బాధ్యతగా పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సూర్య దిన పత్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్, డైరీలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పత్రికలు బాధ్యతతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించేలా కథనాలు ప్రచురించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం, ఉమ్మడి జిల్లా బ్రాంచ్ మేనేజర్, భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్, అయినవోలు రిపోర్టర్ కొట్టం కుమార్ రెడ్డి, సూర్య స్టాఫ్ ఫోటో గ్రాఫర్ దండుగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలు కల్పించాలి

మొదటి పేజీ తరువాయి..

జాతర నిర్వహణ సమయంలో దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతర నిర్వాణకు రాష్ట్ర ప్రభుత్వం నుండి15 లక్షల నిధులు గుర్రంపేట మినీ మేడారంకు మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భూపాలపల్లి రూరల్ మండలం ఆముదాల పల్లి శివారు లో జరిగే మినీ మేడారం జాతర స్థలాన్ని పరిశీలించి జాతరకు వచ్చే భక్తులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు, చేయాలన్నారు. ప్రధాన రహదారి నుండి గద్దెల ల వద్దకు గల మట్టి రోడ్డు పక్కన చెట్ల పొదలు తొలగించి మట్టి రోడ్డును మరమ్మత్తు చేయాలన్నారు. అక్కడి నుండి కమలాపూర్, రాంపూర్ మధ్య రహదారి పక్కన గల గట్టమ్మ దేవాలయం వద్దకు చేరుకొని మేడారం జాతరకు వెళ్ళే భక్తులు గట్టమ్మ దేవాలయం వద్ద ఆగి మొక్కులు చెల్లించుకుంటారని మేడారం జాతర సమయంలో త్రాగు నీరు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి నుండి రాంపూర్ వెళ్లే రహదారి పై ప్రమాదకరంగా ఉన్న పెద్ద చెట్టును గ్రామ సభలో తీర్మానం చేసి తొలగించాలన్నారు అక్కడి నుండి రేగొండ మండలం తిరుమలగిరి శివారులో జరిగే మినీ మేడం జాతర స్థలానికి చేరుకొని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న నూతన బోర్ ను ప్రారంభించారు. మినీ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద రహదారి పక్కన గల గుంతలు మట్టితో శాశ్వతంగా పూడ్చి వేసి,భక్తుల సౌకర్యార్థం మంచినీరు సరఫరా చేసి, మహిళల కోసం స్నానాలకు, బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యం మెరుగు పరిచి ఫ్లెడ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. రేగొండ మండలం కొత్తపల్లి నుండి పాండవుల గుట్ట మీదుగా





మినీ మేడారం జాతరకు వచ్చే రోడ్డు కిలో మీటర్ మేర అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలుపగా వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగే మినీ మేడారం జాతరలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రేగొండ మండలంలోని కోటంచ లక్ష్మీ నరసింహ స్వామి, భుగులోని వెంకటేశ్వర స్వామి దేవస్థానాలకు శాశ్వత కట్టడాలు రోడ్డు నిర్మాణం చేపట్టడం కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తాసిల్దారులు ఎంపీడీవోలు , సర్పంచులు, మండల ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలలో ప్రజలందరిని భాగస్వామ్యం చేయాలి



## జిల్లా పంచాయతీ అధికారిని కల్పన

## 30 గ్రామాల సర్పంచులకు ఒక్కరే హాజరు

## 11 మంది ఎంపీటీసీలకు అందరూ గైర్హాజరే

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల అభివృద్ధి కోసం గ్రామాలలో నిర్వహించే గ్రామసభలలో ప్రజలందరిని భాగస్వాములను చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని కల్పన అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో గ్రామస్థాయిలో 2024- 25 సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్, బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయుట గురించి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో నేడు శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు గ్రామసభలను నిర్వహించాలన్నారు. ఈ గ్రామసభలలో గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్, బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ లను తయారు చేయాలన్నారు. గ్రామ సభలలో సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభలకు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం అయ్యేవిధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈగల భారతి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఉపాధి హామీ ఏపీఓ అరుణ, ఏపిఎం ముక్కెర ఈశ్వర్, మండల పరిషత్ సూపరింటెంట్ గడ్డం దయాకర్, మండల వ్యవసాయ అధికారి శశికాంత్, పశు వైద్యాధికారి మంజీలాల్, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు రాధ, మంజుల, విద్యుత్ ఏఈ జోగానంద్, పంచాయతీరాజ్ వర్క్ ఇన్స్పెక్టర్ రఘు, ఉప్పరపల్లి పశువైద్యాధికారిని రాధిక, ఐకెపి సిసి కట్టయ్య, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

### 30 గ్రామాల సర్పంచులకు ఒక్కరే హాజరు...

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి 30 గ్రామాల సర్పంచులకు ఒక్కరే హాజరయ్యారు. మండలంలోని పుల్లయ్యబోడు తండా గ్రామ సర్పంచ్ బోడ సమ్మ నాయక్ మినహా మిగతా 29 గ్రామాల సర్పంచులు ఒక్కరు కూడా హాజరు కాలేదు.

### 11 మంది ఎంపీటీసీలకు అందరూ గైర్హాజరే...

మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి 11 మంది ఎంపీటీసీలు హాజరు కావాల్సి ఉండగా ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఎంపీపీతో సహా ఎంపిటిసి సభ్యులు అందరూ గైర్హాజరయ్యారు.2024-25 సంవత్సరానికి గాను గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించి గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్, బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయుట గురించి మండల సమావేశాన్ని నిర్వహిస్తే గ్రామాలలోని సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు హాజరు కాకపోవడంతో గ్రామాల అభివృద్ధి పట్ల వారికి ఎంత చిత్తశుద్ధి ఉందో దీన్నిబట్టే స్పష్టంగా అర్థమవుతుందని పలువురు విమర్శించడం కనిపించింది.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు నోటిఫికేషన్



కాటారం,జనవరి 18, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గంగారం గ్రామపంచాయతీలో ఉన్న మోడల్ స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల అయిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి మధు గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి లో 100 సీట్లకు గాను, 7, 8,9,10 వ తరగతిలలో మిగిలిన సీట్లకు గాను ఆన్లైన్ ద్వారా ఈనెల 12 నుంచి ఫిబ్రవరి 22వ వరకు దరఖాస్తు చేసుకోవాలని పరీక్ష ఫీజు ఎస్సీ ,ఎస్టీ, బీసీ విద్యార్థులు రు.125, మిగతావారు 200 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.. ఏప్రిల్ ఏడవ తేదీన పరీక్షలు నిర్వహించిన నట్లు తెలిపారు. మండల పరిధిలోని విద్యార్థులు అందరూ ఫిబ్రవరి 22 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపాల్ మధు కోరారు.

## మద్ది మేడారం జాతర నూతన కమిటీ ఎన్నిక

## ట్రస్ట్ చైర్మన్ గాదే సుదర్శన్



నల్లబెల్లి మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలం నాగరాజు పల్లె గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మద్ది మేడారం జాతర నూతన కమిటీని నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగినది ట్రస్ట్ చైర్మన్ గ గాదె సుదర్శన్ నాగరాజు పల్లె. డైరెక్టర్లు కదురు నరేష్ ఒల్లె నర్సయ్య పల్లె. అనుముల సంపత్ పంతులు పల్లె. మేడిద కరుణాకర్ మామిళ్ళ వీరయ్యపల్లె. మంద లింగారెడ్డి. రుద్ర గూడెం. పెంతల బుచ్చిరెడ్డి గుండ్లపాడు.బుంపల్లి శ్రీనివాస్ నారక్కపెట. కన్నబోయిన సాంబయ్య మేడపల్లి.సూరపనేని గోపాల్ రావు రాంపూర్.ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో చైర్మన్ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ మద్ది మేడారం జాతరలో ఎటువంటి అంతరాయాలు రాకుండా సకాలంలో అన్ని పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## శానిటేషన్ పనులను పరిశీలించిన, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేష్ కుమార్



జనగామ ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: జనగామ పట్టణంలోని బస్టాండ్ ఏరియా, హైదరాబాద్ రోడ్డులోని సురక్ష హాస్పిటల్ ఏరియా, హనుమకొండ రోడ్డులోని జలజా వాటర్ ప్లాంట్ ఏరియాల్లోని ప్రధాన మురుగుకాలువలు, స్లాబ్ కల్వర్టను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కల్వర్టుల కింద ఉన్న షీల్ట్ లను తొలగించాలని తెలిపారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. అధునాతన పద్ధతులలో కల్వర్టులను శుభ్రం చేసేందుకు పరికరాలను సమీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాండర్‌ని ఆవిష్కరించిన డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రనాయక్





మరిపెడ, జనవరి 18,మేజర్ న్యూస్ (సూర్య):టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్‌ని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం తమవంతుగా సహకరిస్తానని,సిపిఎస్ రద్దు జరిగే విధంగా తాను కృషి చేస్తానన్నారు.అనంతరం వివిధ పాఠశాలలో క్యాలెండర్లు డైరీ ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి,టీఎస్ యుటిఎఫ్ మరిపెడ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, సిహెచ్ ప్రభాకర్,గోవర్ధన్,కోశాధికారి శ్యామ్,మంగు, మంగీలాల్,ఎఫ్‌డబ్ల్యూకన్వీనర్ రామకృష్ణ జే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కళాకారుడి కుటుంబాన్ని పరామర్శించిన బాల్నె



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గుండెపోటుతో మృతి చెందిన కళాకారుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న పరామర్శించారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన పాటల కళాకారుడు కనుకుల వేణు (42) గుండెపోటుతో గురువారం ఉదయం మృతి చెందాడు. అతని మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జక్క అశోక్, గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఎడ్ల రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మెడబోయిన కుమార్, పాలకుర్తి వెంకన్న, అనుముల అశోక్, మైదం చిరంజీవి, సాదబోయిన అశోక్, రాకం వేణు, ఈసంపల్లి వీరస్వామి, తదితరులు ఉన్నారు.

# ఐలోని మల్లన్న హుండీ లెక్కింపు

## కోటి దాటిన ఐలోని మల్లన్న ఉండి గత సంవత్సరంతో పోలిస్తే 16 లక్షల 21369 అదనం



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జనవరి (18) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని సుప్రసిద్ద శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం ఐలోని మల్లన్న భక్తులకు దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు 18 రోజులకు గాను ఉండి లెక్కింపు చేయడం జరిగింది రూ.31,36, 817/-(హుండీ ద్వారా) వచ్చినది వివిధ టికెట్స్ ద్వారా ఆదాయం రూ.69,33,448/- వచ్చినది. మొత్తం రూ.1,00,70,265/- (టికెట్స్,హుండీ కలిపి) మిశ్రమ వెండి,బంగారం తిరిగి హుండీలో వేయనైనది. గత సంవత్సరం కంటే రూ.16,21,369/- ఎక్కువగా వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, దేవాదాయ శాఖ,వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి. సంజీవ రెడ్డి, ఐనవోలు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం. మల్లయ్య, ఐనవోలు పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ రఘున రెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు, మహబూబాబాద్ జిల్లా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి సేవ సమితి సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు,



# గుండెపోటుతో కళాకారుడు మృతి

## నివాళులు అర్పించిన పలువురు... మృతుడి కుటుంబానికి పరామర్శ





చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గుండె పోటుతో కళాకారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామం లో గురువారం చోటుచేసుకుంది. ఇదే గ్రా మానికి చెందిన కనుకుల వేణు (42) అనే పాటల కళాకారుడు చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్ లో బస్సు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో జన్మ భూమి కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రా మాన తిరిగి తన పాటలతో పలువురిని అల రించాడు. అలాగే తెలంగాణ ఉద్యమంలో, వివిధ రాజకీయ పార్టీల నాయకుల ప్రచారా లలో పాల్గొని తన పాటలతో పలువురిని ఆకట్టుకున్నాడు. అంతేకాక తన తండ్రితో కలిసి పౌరాణిక నాటకాలను కూడా ప్రదర్శించేవాడు. వేణుకు గురువారం ఉదయం ఛాతిలో నొప్పి రావడంతో స్థానిక ఆర్ఎంపి వైద్యుడి వద్దకు కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. అప్పటికే గుండెపోటు వచ్చి కింద పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని సిద్దార్థ గురుకుల హై స్కూల్ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఉపాధ్యా యులు మేడి రమేష్ గౌడ్, పొన్నం రమేష్, వల్ల వేణు, వైనాల రాజు, కిషన్, ఆరె రాజు, రవి, వెంకటేశ్వర్లు, విష్ణు, చారి, చేరాలు, పరమేశ్వర్, కళ్యాణ్, కుమారస్వామి, కోటి, నవీన్, శ్రీను, బాలరాజు, కవిత, స్వప్న, సంధ్య, పద్మ, శైలజ, శిరీష, సృజన, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పాశం మల్లికార్జున్, లక్క రాజు, టేకుల స్వామి, రఘు, యాకూబ్, బాదావత్ రమేష్, ప్రశాంత్, అనిల్, స్వామి, మల్లయ్య, కుమారస్వామి, కళాకారులు, రాజకీయ పార్టీ నాయకులతో పాటు గ్రామస్తులు పలువురు పరామర్శించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వాహనదారులకు జైలు

వరంగల్ లీగల్ జనవరి 18: మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనం నడిపిన రాగి వెంకన్న, మామిడి నాగరాజు లకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి కే. విద్యాసాగర్ రావు గురువారం తీర్పు వెలువరించారు. అనంతరం సదరు వ్యక్తులను పోలీసులు మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించారు.కాజీపేట ట్రాఫిక్ సిఐ కే.సుజాత ఆధ్వర్యంలోని ట్రాఫిక్ పోలీసులు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మంగళ, బుధ వారాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్షల్లో మోతాదుకు మించి మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం, కేసు నమోదు చేసిన పోలీసులు సదరు వ్యక్తులను గురువారం కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.అలాగే మోటారు వాహన చట్టం నియమ,నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న మరో 12 మంది వాహనదారులకు న్యాయమూర్తి 20,100/- రూపాయల జరిమానా విధించారు.కాజీపేట ట్రాఫిక్ కోర్టు కానిస్టేబుల్ బి.కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.


## నేటినుండి గ్రామాల్లో గ్రామసభలు

### చెన్నారావుపేట ఎంపీడీవో ఈగల భారతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేడు శుక్రవారం, శని వారం రెండు రోజులపాటు గ్రామాలలో గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట ఎంపీడీవో ఈగల భారతి గురువారం తెలిపారు. 2024- 25 సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్, బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయడానికి గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు శుక్రవారం ఖాదర్ పేట, గొల్లపల్లి, సూర్యపేట తండా, గొల్లభామ తండా, అమీనాబాద్, పత్తి నాయక్ తండ, తోపన గడ్డ తండ, కంది గడ్డ తండా, పుల్లయ్యబోడు తండా, 16 చింతల తండా, బోడ మాణిక్యం తండా, చెరువు కొమ్ము తండా, ధర్మ తండా, అమృతండా, పాపయ్యపేట, బోజేర్వు, 20న శనివారం జోజిపేట నారాయణ తండా, తిమ్మరాయిని పహాడ్, ఎల్లయ్య గూడెం, బాపునగర్, లింగగిరి, శంకరం తండా, జల్లి, చెన్నారావుపేట, అక్కల్ చెడ, కోనాపురం, ఉప్పరపల్లి, కాల్ నాయక్ తండా, లింగాపురం, జీడిగడ్డ తండా గ్రామాలలో గ్రామసభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలకు టీం లీడర్లుగా ఎంపీడీవో భారతి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, మండల పరిషత్ సూపరింటెంట్ దయాకర్, ఉపాధి హామీ ఏపీఓ అరుణలు వ్యవహరిస్తారన్నారు. గ్రామాలలోని సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు గ్రామసభలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): దివంగత ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆయన అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అందించిన సేవలను కొనియాడారు. తదనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అభిమానులు గొడిశాల స్వామి, అల్లాడి నారాయణ, అడుప అశోక్, సూత్రపు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి



ఖానాపురం, జనవరి(18)మేజర్ న్యూస్: ఖానాపురం మండల కేంద్రంలో ఎన్టీఆర్ 27 వ వర్ధంతి సందర్భంగా ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రకాష్ రావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలిపారు.ఎన్టీఆర్ తెలుగు జాతి కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హంగర్ రిలీఫ్ 18వ రోజు

### అన్నదాన కార్యక్రమం వివేకానంద సెంటర్లో




ఇనుగుర్తి జనవరి 18 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారి పెళ్లిలో కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న హంగర్ రిలీఫ్ 18వ రోజు ప్రోగ్రాం లయన్ శ్రీ మామిడి అశోక్ ఇట్టి ప్రోగ్రామ్ వారి సొంత గ్రామం ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి వివేకానంద సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మామిడి శోభన్ హాజరై వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ఇలా 30 రోజులపాటు అల్పాహారం అన్నదాన కార్యక్రమాలు చేస్తుండడం చాలా పుణ్యకార్యం అని అన్నారు ఈ అన్నదాన కార్యక్రమం మా ఊర్లో చేయడం చాలా సంతోషంగా ఉందని కేసముద్రం లయన్స్ క్లబ్ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి శోభన్,తో పాటు క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బెజ్జం ప్రేమ్ కుమార్,ట్రెజరర్ లయన్ సామకూర నరసయ్య,లయన్ మామిడి అశోక్, పాస్ట్ జెడ్ సి ఎర్రం శ్రీరాములు, పాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్,పాస్ట్ ట్రెజరర్ గంజి వీరేందర్ రెడ్డి,కొడకండ్ల ప్రభాకర్,లయన్ మడిపెద్ది వెంకటేష్, ఇంకా గ్రామ ప్రజల సమక్షంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# సూర్య డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించిన లీగల్ సెల్ కార్యదర్శులు

వరంగల్ లీగల్ :జనవరి 18 :మేజర్ న్యూస్ (సూర్య) నేటి దినపత్రిక సూర్య ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన సంవత్సర- 2024 క్యాలెండర్, డైరీలను వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవ సంస్థల కార్యదర్శులు, న్యాయమూర్తులు కే. సాయికుమార్, జే. ఉపేందర్ రావ్ లు గురువారం సంస్థ కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ పురుషోత్తం, సూర్య లీగల్ రిపోర్టర్, న్యాయవాది పి.ప్రదీప్, అయినవోలు రిపోర్టర్ కొట్టం కుమార్ రెడ్డి,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సురేష్ తదితరులు హాజరయ్యారు.




సూర్య డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణలో వరంగల్ న్యాయ సేవా సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి కే సాయికుమార్, హనుమకొండ న్యాయ సేవ సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి జే ఉపేందర్ రావు



# కళాకారుడు వేణు మృతి కళారంగానికి తీరని లోటు

**కళాకారుడి కుటుంబాన్ని పరామర్శించిన గిద్దె రాం నర్సయ్య**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గుండెపోటుతో అకాల మరణం చెందిన కళాకారుడి కుటుంబాన్ని ప్రజావాగ్గేయ కారుడు, సినీ గేయ రచయిత గిద్దె రాం నర్సయ్య పరామర్శించారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కళాకారుడు కనుకుల వేణు (42) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. అతని మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కళాకారుడు వేణు గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన మృతి కళా రంగానికి తీరని లోటని కొనియాడారు. తదనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొని పాటలు పాడి తన సంతాపాన్ని ప్రకటించారు. ఆయన వెంట కళాకారులు పడిదం రాజేందర్, కొలిశెట్టి సత్యనారాయణ, కన్నం వెంకన్న, బక్కి యాదగిరి, గౌరారపు యుగేందర్, పులిగిల్ల నరేష్, రెడ్యాల ప్రవీణ్, శీలం రాజు, శ్రీశైలం, బరిగెల రవీందర్, యాకాంతం, సాంబరాజు, రాజేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మాతృమూర్తి జ్ఞాపకార్థం అన్నదానం, వస్త్ర దానం కొత్తకొండ దేవాలయం ముఖ్య అర్చకులు రాంబాబు

భీమదేవరపల్లి జనవరి 18 ( సూర్య మేజర్ న్యూస్ ): కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు తన తల్లి తండ్రుల మొగిలిపాలెం సత్తయ్య ధర్మపత్ని సోమాంజలి తన తల్లి జ్ఞాపకార్థం కొత్త కొండ వీరభద్ర స్వామి జాతరకు వచ్చిన మండలములోని ముల్కనూరు , కొత్తకొండ , తదితర గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది, వేలేరు గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులకు దానధర్మం చేయాలనే సంకల్పంతో ఒకరోజు భోజన వసతి , వస్త్ర దానం,2 లడ్డూల ప్రసాదాన్ని జాతరలో అన్ని గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులకు తోచిన హితోదక సహకారము చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్త కొండ ఉప సర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కనకయ్యకు ఘన స్వాగతం, పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**మండల కాంగ్రెస్ శ్రేణులతో పలు అభివృద్ధి అంశాలపై మంతనాలు**


**అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



బయ్యారం జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండల కేంద్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మొదటి కార్య క్రమం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులంతా శాసనసభ సభ్యులు కోరం కనకయ్యకు పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఒక శాదిముబారక్ చెక్కను మరియు 22 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కం బాల ముసలయ్య, శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, ఎంపీటీసీలు తమ్మిశెట్టి కుమారి,సోమేష్ సర్పంచులు వెంకటేశ్వర్లు,రమేష్,కోటమ్మ, వీరాస్వామి, నాగేశ్వర్ రావ్, వార్డు మెంబర్,తగిరి సత్తిరెడ్డి,జగ్గుతండ నాగరాజు,పగడాలా శ్రీను, వెంకటపతి, నందగిరి, వెంకటరెడ్డి, రాధాకృష్ణ,సంపత్,నాగేశ్వర్ రావ్,భద్రయ్య, మధుకర్ రాజు, రవి నాయక్, మండ నాగరాజు,గణేష్ పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలి



## ఎంపీపీ మార్క సుమలత

ఆత్మకూరు, :జనవరి 18, (సూర్య న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గ దర్శకాలకు అనుగుణంగా గ్రామాల్లో 2024-25 అర్థిక సంవత్సరానికి గ్రామ సభల్లో ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిపి మార్క సుమలత కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ పై జరిగిన సమావేశంలో ఎంపిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో అన్ని రకాల సమస్యల ను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో బడ్జెట్ లో చేర్చాలని ఎంపిపి సూచించారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ ఈ నెల 19,20 తేదీల్లో జిపిడిపి పై గ్రామ సభలు జరుగుతాయన్నారు. ఈ సభల్లో విద్యుత్, వైద్యం,విద్య, మహిళా సంక్షేమం, ఉద్యాన శాఖ,ఎన్ ఆర్ ఇ జి ఎస్, తదితర 9 శాఖల కు చెందిన గ్రామ స్థాయి ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఎంపివో చేతన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే ఈ సభల్లో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిదులు, యువత హాజరై గ్రామ అభివృద్ధి లో పాలు పంచుకోవాలని కోరారు.ఈ సమావేశంలో వైస్ ఎంపిపి సుధాకర్ రెడ్డి, సర్పంచులు మనోహర్, రవి కుమార్, పీహెచ్ సి డాక్టర్ స్పందన ,ఐసిడిఎస్



సూపర్ వైజర్ పద్మావతి , విద్యుత్ ఏ ఇ ,పి.ఆర్ ఎ ఇ లత, ఎంఈఓ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాథమిక పాఠశాలలు పార్కింగ్ స్థలాలకు అడ్డగా మారుతున్న పట్టించుకోని అధికారులు




వేలేరు జనవరి 18 సూర్య న్యూస్: మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణ రాజకీయాలకు అడ్డాగా మారింది గతంలో ఎంపీడీఓ ఆఫీస్ మరియు నర్సరి ఏర్పాటుతో బడిలో పిల్లలను చేర్పించాలి అంటే పిల్లల తల్లతండ్రులు జంకుతున్నారని అని వెంటనే తీసివేయాలని చెప్పినా పట్టించుకోకుండా గత పాలకులు అలాగే కొనసాగించారని అంతేకాకుండా పిల్లలకోసం ఏర్పాటు చేసిన మూత్రశాలలను ఆఫీసులకు వచ్చిన అధికారులు మరియు బయటి వ్యక్తులు వాడుకుంటున్నారు ఇదే అదునుగా ఈ యొక్క పాఠశాలలోనే క్రిడాప్రాంగణం ఏర్పాటు చేశారు దీనికి తోడు బ్యాంకుకు వచ్చే జనం మరియు అధికారులు వారియొక్క వెహికిల్స్ ను స్కూల్లో పార్కింగ్ చేస్తున్నారు ఇటీవల ఒక ఆటో అందులో పార్కింగ్ చేయగా పిల్లలు బంతితో ఆడుకుంటుండగా ఆ బంతి తగిలి ఆటో అద్దం పగలగా ముక్కుపిండి అద్యాపకులనుండి 4000 ఆటో యజమని వసూలు చేశారని ఇకనైనా ఇట్టి విషయాలపై పటిష్టమైన చర్యలు భద్రత ఇవ్వాలని ఎవరైనా ఇలంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఖీఇ చైర్మన్ గుండు సాంబరాజు సలీంమాలిక్ శ్రీకాంత్ అద్యాపకులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్‌ని ఆవిష్కరించిన డిఇఓ సమ్మెట సత్యనారాయణ



నెల్లికుదురు జనవరి18 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ 711 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా విద్యాశాఖ అధికారిసమ్మెటసత్యనారాయణతో కలిసి ప్రిన్సిపాల్ అధ్యక్షులుపొక్కుల సదానందం 2024 నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జనరల్ సెక్రెటరీవీరేందర్, లైబ్రేరియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగ కోటి శ్రీనివాస్ రెడ్డి,టీజీఎల్ఏప్రెసిడెంట్ నాగిరెడ్డి,జనరల్ సెక్రెటరీ కందికొండ బాబు,అసోసియేట్ ప్రెసిడెంట్ దేశెట్టి యాకన్న,రామ్మూర్తి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు అవగాహన



ఖానాపురం, జనవరి (18)మేజర్ న్యూస్: ఖానాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయు నిమిత్తము అవగాహన సమావేశం నిర్వహించడం అయినది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ మండలాధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, ఈజీఎస్ స్టాఫ్ ఫీల్ అసిస్టెంట్స్ పాల్గొనినారు.

## జాతరకు వచ్చే భక్తులకు

# అన్ని సౌకర్యాలు కల్పించాలి



### ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు

రేగొండ జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను,స్థానిక ప్రజా ప్రతినిధులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు.ఈ మేరకు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయవలసిందిగా కోరారు.జాతరలో మహిళలకు స్నానపు గదులు,మరుగుదొడ్లు విద్యుత్ సౌకర్యం వంటి ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే అన్ని ప్రధాన రహదారులను డబుల్ రోడ్డు వేయాలని అధికారులకు సూచించారు.భక్తులకు మంచినీటి సౌకర్యం కోసం జాతరలో గురువారం రెండు బోర్లు వేయించారు. అలాగే మండలంలో ప్రసిద్ధి చెందిన కోటంచ లక్ష్మీనరసింహ స్వామి జాతర, అలాగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరలు ఎంతో ప్రసిద్ధి చెందాయని వీటి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.జాతర లకు వెళ్ళే ప్రయాణ మార్గాలకు శాశ్వత కట్టడాలు చేపట్టి రోడ్లు వేయించి భక్తులకు సులభతర రవాణా సౌకర్యాలు అందజేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపాదనలు పంపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి శ్యామ్యూల్,ఎంపీడీవో సురేందర్,ఎమ్మార్వో సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, గ్రామ సర్పంచ్ కట్ల రాణి మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి గంట గోపాల్, జాతర చైర్మన్ పర్ష శ్రీను,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు గంగుల రమణారెడ్డి, పల్నాటి శీను, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

### బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

### వరంగల్ పరిధిలో పలు సి.సి రోడ్ ల పరిశీలన

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య)నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులు చేస్తామని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు.బల్దియా పరిధి వరంగల్ ప్రాంతం లోని ఫోర్ట్ రోడ్ ప్రాంతం లోని విద్యానగర్ కాలనీ బృందావన్ పబ్లిక్ స్కూల్ వద్ద రంగశాయి పేట లోని శ్రీ సాయి నగర్, నాగేంద్ర నగర్ ఫేజ్-2 ప్రాంతం, కరీమాబాద్ బండి వారి వీధి, ఉర్సు వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలోనిర్మించిన సి సి రోడ్ల కు చెందిన బిల్లుల చెల్లింపు కోసం కమీషనర్ గురువారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ టెండర్ నిబంధనలకు లోబడి అభివృద్ధి పనులను చేపట్టాలని, నాణ్యత ప్రమాణాల్లో నిబద్ధత లేకుంటే బిల్లులో కోత విధించడం జరుగుతుందని,కాలనీల్లో పర్యటించే క్రమం లో రంగశాయి పేట ప్రాంతం లో రోడ్డు పై గృహ నిర్మాణ వ్యర్థాలను రోడ్డు పై ఉంచిన యజమానికి పెనాల్టీ విధించాలని, నాగేంద్ర నగర్ కాలనీ లో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనానికి అనుమతి ఉందో లేదో పరిశీలించాలని,పొడి చెత్తను కాల్చడానికి వీలులేదని ఈ సందర్భం గా కమీషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా రాజేష్, ఈ ఈ శ్రీనివాస్,డి ఈ రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏ ఈ లు మోజామిల్, హబీబ్ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ కొండల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు



జనగామ ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అధ్యక్షులు దీగోజు సాంబ చారి సారథ్యంలో,జనగామ జిల్లా ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్  కొండల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు, సంఘ మెమెంటో మరియు శాలువాతో సత్కరించారు.ఈ  కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు దీగోజు నరసింహ చారి, ఉపాధ్యక్షులు భత్తోజు సిద్ధిరాములు చారి, ప్రధాన కార్యదర్శి యాసోజు నాగరాజు, కోశాధికారి సాతెల్లి రాజు,జిల్లా యూత్ అధ్యక్షులు సరబోజు రాజు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, సహాయ కార్యదర్శి సుత్తోజు వీరాచారి, మరియు సభ్యులు ముమ్మాడి గణేష్, కాసోజు సంతోష్, బత్తోజు వీరాచారి,సిద్దోజు రమేష్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు, మా కార్పెంటర్ సభ్యులకు మీసహాయ సహకారాలు కావాలని వారిని కోరారు, దానికి వారు సానుకూలంగా స్పందించినారు,

## కళ్ళెం పాఠశాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ



జనగామ ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్( సూర్య): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళ్ళెంలో ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి గారు ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత మబ్బు పరశురాం గారు స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మబ్బు పరశురాం మాట్లాడుతూ నేను చదివిన పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం బాధ్యతగా భావిస్తున్నాను, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్య ద్వారానే గౌరవం లభిస్తుందని, మీరందరూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకుని మంచి మార్కులు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మబ్బు కన్నయ్య, యువజన నాయకులు మబ్బు కరుణాకర్,నక్కీర్త మహేష్,క్రాంతి కుమార్, అశోక్, కరుణాకర్, నాగేష్, నవీన్,కన్నీ, అనిల్, చందు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక-సారక్క గద్దెల అభివృద్ధికి గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ టైల్స్ శాశ్వత దాత

**సమ్మక్క సారక్క గద్దెల చుట్టూ టైల్స్ లతో నిర్మాణం పూల డెకరేషన్**

**గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వద్దిరాజు చిన్న వెంకటేశ్వర్లు**

**ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు**

ఇనుగుర్తి జనవరి 18 మేజర్ న్యూస్( సూర్య):ఇనుగుర్తి గ్రామానికి చెందిన గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత వద్దిరాజు చిన్న వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గురువారం రోజున మంత్రివర్యులు సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది. అదేవిధంగా మేడారంలో జరగబోయే జాతరకు 15 లక్షల రూపాయలతో పూల డెకరేషన్, తో పాటు టైల్స్ వేయడం జరుగుతుంది. కావున ఈ సందర్భంగా మీడియా ముందు మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ.. సమ్మక్క,సారక్క జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది.భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరు అవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్బాంధవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారత దేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క-సారక్క. 'దేశంలోనే అతి పెద్ద గిరిజనజాతర'గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది.మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 1996 లో రాష్ట్ర పండుగగా అప్పటి ప్రభుత్వం గుర్తించింది.







# ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

**టీటీడీపి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అడుప నర్సింగరావు**

నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ): నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని, తెలుగు ప్రజల మనిషని టీటీడీపి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అడుప  నర్సింగరావు అన్నారు. పట్టణం లోని అంగడి సెంటర్ లోని  నందమూరి తారక రామారావు 28 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో  మహబుబాబాద్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ వేములపెల్లి సూర్య ప్రకాష్ , ఉపాధ్యక్షులు మోతే సంపత్ రెడ్డి, నర్సంపేట మండల ప్రెసిడెంట్ కొక్కు జంపయ్య , ఎండీ నాజర్ ,కొర్ర రాజు తదితరులు పాల్గొన్నారు .

# ప్రమోషన్లకుటెట్ అనివార్యమైతే ఉపాధ్యాయులకు ప్రత్యేకటెట్ నిర్వహించాలి

**డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజు**

**డిటిఎఫ్ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ**

నెల్లికుదురు జనవరి 18 మేజర్ న్యూస్(సూర్య): ఉపాధ్యాయుల సమస్యల కొరకు పోరాడుతున్న సంఘం డిటిఎఫ్ అనిఉపాధ్యాయుల ప్రమోషన్లకు టెట్ అనివార్యమైతేఉపాధ్యాయులకు ప్రత్యేకమైన టెట్ నిర్వహించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులుఎం రాజు అన్నారు.గురువారం మండల కేంద్రంలోనిజడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో స్థానికఇన్చార్జ్ హెడ్మాస్టర్ పరంకుశ చేతుల మీదుగానూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు.అనంతరం డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజు మాట్లాడుతూడి టి ఎఫ్ అనేది వృత్తినిబద్ధత సామాజిక బాధ్యత కలిగిన సంఘం అని,ఉపాధ్యాయుల కోసం మండలంలో జరిగే అవినీతిని అరికట్టే సంఘం డిటిఎఫ్ అన్నారు.ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే అమలు చేయాలని,ఉపాధ్యాయుల ప్రమోషన్లవిషయంలో డీఎస్సీ రాసేటప్పుడులేని టెట్ అర్హతఎప్పుడు ప్రమోషన్లలో కొత్తగా చేర్చడం ఎందుకు అని ప్రశ్నించారు. ప్రమోషన్లలో టెట్ అనివార్యమైతేఉపాధ్యాయులకు ప్రత్యేకటెట్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.317 జీవోను సవరించిస్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకున్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కౌన్సిలర్ యాదగిరి,కార్యదర్శి రాజశేఖర్, సంఘ సీనియర్ సభ్యులురమేష్,వెంకన్న, మహమ్మద్, ఉపేందర్,పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్,దయాకర్, రమేష్, దర్గయ్య,రజనీకాంత్ పాల్గొన్నారు.







# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

## క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా.

## నృత్య ప్రదర్శన చేసిన చిన్నారిని అభినందించిన పల్లా

## ముగిసిన అండర్ -14 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

## హాజరైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్( సూర్య):గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారు రాణించేలా ప్రోత్సహించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని 13వార్డ్ ధర్మకంచ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అండర్-14 బాలుర బాలికల విభాగంలో జరిగిన కబడ్డీ రాష్ట్ర స్థాయి ముగింపు పోటీల్లో ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు.ముందుగా విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు .క్రీడాకారులను కలిసి అభినందనలు తెలిపి విద్యార్థులతో కబడ్డీ ఆడారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థు లు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి.అలాగే ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. జిల్లా నుంచి పోయే విద్యార్థులకు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.



స్కూల్ కి సంబందించిన ఏ సమస్య ఉన్నా తెలియ చేయండి.స్కూల్ కి పెన్సింగ్ నిర్మాణం కోసం స్థానిక ప్రజా ప్రతినిధిలతో కలిసి పరిశీలించి త్వరితగా పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా తన సేవలను సద్వినియోగం చేసు కోవా లన్నారు.అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, ఎమ్మెల్యే పల్లా కి మెమోంటో అందజేసీ సన్మానం చేశారు. సంప్రదాయ నృత్య ప్రదర్శన చేసిన చిన్నారితో పాటు విద్యార్థి నులను ఎమ్మెల్యే పల్లా అభినందించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

## బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

## వరంగల్ పరిధిలో పలు సి.సి రోడ్ల పరిశీలన

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులు చేస్తామని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు.బల్దియా పరిధి వరంగల్ ప్రాంతం లోని ఫోర్ట్ రోడ్ ప్రాంతం లోని విద్యానగర్ కాలనీ బృందావన్ పబ్లిక్ స్కూల్ వద్ద రంగశాయి పేట లోని శ్రీ సాయి నగర్, నాగేంద్ర నగర్ ఫేజ్-2 ప్రాంతం, కరీమాబాద్ బండి వారి వీధి, ఉర్సు వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన సి సి రోడ్ల కు చెందిన బిల్లుల చెల్లింపు కోసం కమీషనర్ గురువారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ టెండర్ నిబంధనలకు లోబడి అభివృద్ధి పనులను చేపట్టాలని, నాణ్యత ప్రమాణాల్లో నిబద్దత లేకుంటే బిల్లులో కోత విధించడం జరుగుతుందని,కాలనీల్లో పర్యటించే క్రమం లో రంగశాయి పేట ప్రాంతం లో రోడ్డు పై గృహ నిర్మాణ వ్యర్థాలను రోడ్డు పై ఉంచిన యజమానికి పెనాల్టీ విధించాలని, నాగేంద్ర నగర్ కాలనీ లో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనానికి అనుమతి ఉందో లేదో పరిశీలించాలని,పొడి చెత్తను కాల్చడానికి



వీలులేదని ఈ సందర్భం గా కమీషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా రాజేష్, ఈ ఈ శ్రీనివాస్,డి ఈ రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏ ఈ లు మోజామిల్, హబీబ్ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పేటలో అర్ధరాత్రి దొంగల భీభత్సం

## ఏడు లక్షలకుపైగా నగదు చోరీ

నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణంలోని మహబూబాబాద్ రోడ్ లోని ఓం సాయినగర్ లో గురువారం అర్ధరాత్రి దొంగతనం చోటుచేసుకుంది. బాధిత కుటుంబం వ్యాపార నిమిత్తం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ జాతరకు వెళ్లిన నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.హన్మకొండ ప్రాంతానికి మొలుగూరి నాగేందర్ నర్సంపేట పట్టణం లోని ఓం సాయినగర్ లో గత కొంత కాలంగా కుటుంబంతో అద్దె ఇంట్లో ఉంటున్నారు.పలు జాతరల్లో జాయింట్ వీల్స్ ఏర్పాటు చేసి వ్యాపారం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమం కొత్త కొండ లో వ్యాపార నిమిత్తం వెళ్లగా అదను చూసి దొంగలు ఇంట్లోకి చొరబడి దోపిడీకి పాల్పడినట్లు పోలీసులకు నాగేందర్ సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు రూ.7 లక్షల పైగా నగదు కాజేసినట్టు గుర్తించారు. దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ రవికుమార్ తెలిపారు. ఈ విచారణ లో పట్టణ ఎస్ఐ రవి, క్లూసు టీం, పోలీస్ సిబ్బంది తెలిపారు.



# భవన నిర్మాణ కార్మికుల కూలీ రేట్లు పెంచాలి




గార్ల జనవరి మేజర్ న్యూస్ ( సూర్య ): పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం భవన నిర్మాణ కార్మికుల కూలీ ధరలు పెంచాలని తెలంగాణ బిల్డింగ్ మరియు అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె గురు వారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణం లోని పలు సుతారి కూలీల అడ్డ సెంటర్ లలో కార్మికులు కూలీ లు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మేస్త్రీ లు జడ శ్రీను మౌలానా వీరయ్య సత్యం లల్లు వెంకన్న రవీందర్ వెంకన్న సత్తి ఎల్లయ్య మాధవరావు నాగేశ్వరరావు లాలు ఏసు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల వేలంపాట తేదీల్లో మార్పు

## ఈ నెల 24న వేలం పాట



మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 18,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడి సీజ్ చేసిన టువంటి వాహనాలకు వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఆదేశాల మేరకు బుధవారం ఈ నెల 24న ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ మహబూబాబాద్ నందు బహిరంగ వేలం పాట ను నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.చిరంజీవి ఓ ప్రకటన తెలిపారు.వేలంపాటలో పాల్గొనదలచిన వారు టూ వీలర్ కొరకు రూ 20,000/-, త్రీ వీలర్ కొరకు రూ. 30,000/-, ఫోర్ వీలర్ కొరకు అయితే ఖు50,000/- డిపాజిట్ గా చెల్లించవలెను.ఒకవేళ వేలం పాటలో అతనికి వాహనం రాకుంటే అతని డిపాజిట్ సొమ్ము తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒకవేళ వేలం పాటలో వాహనం వచ్చిన తర్వాత అతను తీసుకోని యెడల అతని యొక్క డిపాజిట్ అమౌంటు జప్తు చేయడం జరుగుతుందన్నారు. వేలం పాటలో వాహనం తీసుకున్నవారు అట్టి వాహనం పై నిబంధనల మేరకు జీఎస్టీ చెల్లించవాల్సి వస్తుందన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన

**అన్నారం బ్యారేజి కంటే మేడిగడ్డ బ్యారేజిలో భారీ నష్టం**

**అన్నారం, మేడిగడ్డ బ్యారేజిలతోపాటు కన్నెపల్లి పంపు హౌస్ ల క్షేత్ర స్థాయిలో పరిశీలన**

**క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ప్రభుత్వానికి పూర్తి నివేదిక అందిస్తాం**

**విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ డి జీ రాజీవ్ రతన్**



మహాదేవపూర్, జనవరి 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచంలోనే భారీ ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి పిల్లర్ కుంగుబాటు, అన్నారం బ్యారేజిలో బుంగలు పడటంపై ప్రభుత్వం సీరియస్ గా పరిగనించి కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలు అక్రమాలపై ప్రభుత్వం జ్యూడిషల్ విచారణకుఆదేశించిన విషయం విదితమే కాగా తాజాగా మేడిగడ్డ, అన్నారం,బ్యారేజి లు కన్నెపల్లి పంపు హౌస్ల నిర్మాణాలపై క్షేత్ర స్థాయిలో ఇంటలిజెన్సీ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు, రెండు రోజులుగా



మేడిగడ్డ, అన్నారం, బ్యారేజి లల్లో నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీంచామని ఇంటలిజెన్సీ,ఎన్ ఫోర్స్ మెంట్,డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ తెలిపారు.మేడిగడ్డ బ్యారేజి పిల్లర్ కుంగుబాటు స్థల అంతర్భాగన వెళ్లి గేట్లను పరిశీలించారు జరిగిన నష్టాన్ని ఎస్ పి బాలకోటి, ఏఈ దివ్య, సి ఐ రాకేష్ లతో కలిసి ఆయన బ్యారేజి అడుగు భాగం తో పాటు బ్యారేజి పైన కలియ తిరిగి అణువనువు పరిశీంచారు, బ్యారేజిలకు సంబంధించిన ఖీలక రికార్డులు హార్డ్ డిస్క్ లు గత వారమే తమ విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ బృందం తనిఖీలు చేసి సీజ్ చేసి హైదరాబాద్ తరలించారాని డీజి రాజీవ్ రతన్ తెలిపారు, ప్రభుత్వం క్షేత్ర స్థాయి పరిశీలకు ఆదేశించడం తో తాను తన బృందంతో మేడిగడ్డ, కు రావడం జరిగిందని ఆయన తెలిపారు, రెండురోజులుగా మేడిగడ్డ అన్నారం బ్యారేజి లు, కన్నెపల్లి పంపు హౌస్ లను పరిశీలించామని త్వరలో నివేదిక తయారు చేస్తామని అన్నారు. ప్రాజెక్టు సంబందించిన అంశాలను డి ఈ లు, ఈ ఈ లతో అడిగి తెలుసుకున్నారు.తమ పరిశీలనలో అన్నారం బ్యారేజి కంటే మేడిగడ్డ బ్యారేజి కి తీవ్ర నష్టం జరిగిందని ఆయన అన్నారు, రెండు బ్యారేజిలను కంపేర్ చేశామని ఆయన వివరించారు,కాళేశ్వరం ప్రాజెక్టు లోని లోపాలను క్షేత్ర స్థాయిలో పరిశీంచడం జరిగిందని వీటిపై పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని తదుపరి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ఇంటలిజెన్సీ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ తెలిపారు.వారివెంట ప్రాజెక్టు ఈ ఈ తిరుపతి రావు, డి ఈ సురేష్, తదితరులు వున్నారు.

---

## ప్రభుత్వ పాఠశాల పనితీరును చూసి

# ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు

**తాత్కాలిక పిఈటితో పదవ తరగతి కి విద్యాబోధనా..?**

**ప్రత్యేక తరగతులకు ఉపాధ్యాయులు డుమ్మా..?**

**ప్రభుత్వ జీవోను తుంగలో తొక్కుతున్న ఉపాధ్యాయులు..!**

రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య) జనవరి 18: ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి ఉత్తీర్ణత శాతం మెరుగ్గా రావాలని ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీ చేసి ఉపాధ్యాయులచే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తుంది. కానీ దీనికి భిన్నంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు నిర్వహణలో ఉపాధ్యాయులు సమయపాలనను పాటించడం లేదు దీంతోపాటు మొక్కుబడిగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. వివరాల్లోకెళితే రాయపర్తి మండలం ఊకల్ గ్రామం ప్రభుత్వం పాఠశాలలో 8:30కు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సింది ఉన్నప్పటికీ ఆ సమయానికి రావలసిన ఉపాధ్యాయుడు రాకపోవడంతో ఆ తరగతిని ఆ పాఠశాలలకు చెందిన తాత్కాలిక పిఈటిపదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాడు. రాయపర్తి మండలం కొండాపురం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన సంఘటన మర్చిపోకముందే మరో సంఘటన బయటపడింది దీన్నిబట్టి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించే శ్రద్ధ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏ విధంగా తీసుకుంటున్నారో తేటతెలమవుతుంది విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోకుండా ఉపాధ్యాయులకు హాజరు ను పరిశీలించకపోవడం వీటికి ముఖ్య కారణమని బాగుటంగా చర్చించుకుంటున్నారు ఇదిలాగ కొనసాగితే పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులు ప్రభుత్వం పెట్టిన జీవో ఎలాంటి ప్రయోజనం చేకూరకుండా ఉంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సాధరు పాఠశాలలోని ప్రత్యేక తరగతులను నిర్వహించకుండా కాలయాపన చేస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను తీసుకోవాల్సి ఉండగా ఆ సమయానికి ఉపాధ్యాయుడు రాకపోవడంతో మరో ఉపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడం తాత్కాలిక పీఈటి పదో తరగతిని తీసుకోవడం తో ప్రభుత్వ పాఠశాల పనితీరును చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటు బహిరంగంగానే చర్చనీ అంశంగా మారింది. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని వివరణ కోరగా పదవ తరగతి ప్రత్యేక తరగతులు నిర్వహించే ఉపాధ్యాయునికి అనారోగ్య కారణం నృత్య రాలేదని సమాధానాన్ని ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో పేద నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటు పాఠశాలకు వెళ్ళలేక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తల్లిదండ్రులు చేర్పిస్తున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ రాగిజావ మధ్యాహ్న భోజనం ఇష్ట పుస్తకాలు లాంటి ఎన్నో సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులను ప్రోత్స హిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చేస్తున్నారు. అయినప్పటికీ ఉపాధ్యాయుల తీరుతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి సంఘటనలు మండలంలోని పలు ప్రభుత్వం పాఠశాలలో ఎక్కడ జరగకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు.








## పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం నూతనంగా ఓటు నమోదు చేసుకోవాలి

**టీ.జి.ఫ్ రాష్ట్ర అధ్యక్షులు చిర్రా రాజు గౌడ్**



హనుమకొండ టౌన్ జనవరి 18 మేజర్ న్యూస్ సూర్య: పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం గతంలో ఓటు హక్కు నమోదు చేసుకున్నప్పటికీ మరోసారి నూతనంగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని టీ.జి.ఫ్ రాష్ట్ర అధ్యక్షులు చిర్రా రాజు గౌడ్ అన్నారు. గురువారం యూనివర్శిటీ కామర్స్ విభాగంలో డా,, మాదాసి కనకయ్య ఆధ్వర్యంలో దరఖాస్తు ఫారాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2020 సెప్టెంబర్ 1 నాటికి ఏదైనా డిగ్రీ పాసైన గ్రాడ్యుయేట్స్ అందరు రాబోయే వరంగల్, ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఓటు నమోదు చేసుకోవాలని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2020 నవంబర్ 01 లోపు ఏదైనా డిగ్రీ, ఇంజనీరింగ్ డిగ్రీ, డిప్లమా, పూర్తి చేసిన న్యాయవాదులు, డాక్టర్స్ అధ్యాపకులు,ఉద్యోగస్తులు నిరుద్యోగులు అందరు ఆన్ లైన్ లో సైట్ ceotelangana.nic.in గానీ ఆఫ్ లైన్ లో గానీ తమ ఓటు నమోదు చేసుకోని త్వరలో జరగబోయే వరంగల్ నల్గొండ,ఖమ్మం పట్టపద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో పాల్గొనాలంటే మీరు ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు అలాగే గతం లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓటు ఉన్నా మళ్లీ నూతనంగా నమోదు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజు నోటిఫికేషన్ లో తెలపడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు కాకతీయ యూనివర్సిటీ కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పనిందర్ డాక్టర్ సునీత, డాక్టర్ మాయూరి, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గిరిప్రసాద్, తదితరుల పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎస్ఐ శ్రీనివాస్ బదిలీ

**నూతన ఎస్ఐగా రామారావు**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఎస్ఐగా పనిచేస్తున్న పస్తం శ్రీనివాస్ ను బదిలీ చేస్తున్నట్లు వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ ను చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ నుండి హనుమకొండ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా పనిచేస్తున్న బి. రామారావును చెన్నారావుపేట ఎస్ఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో సొంత జిల్లాకు చెందిన వాడు కావడంతో ఎస్ఐ శ్రీనివాస్ ను బదిలీ చేసినట్లు తెలిసింది.

## కొత్తకొండ వీరన్న సన్నిధిలో

# భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు

భీమదేవరపల్లి, జనవరి18,( సూర్య మేజర్ న్యూస్): కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అగ్నిగుండాల్లో భారీగా భక్తజనం పాల్గొని విజయవంతం చేశారు. గురువారం ఉదయం అగ్గిగుండాముల పర్యవేక్షకుడు బంగిమటం పరమేశ్వరయ్య నేతృత్వంలో అగ్నిగుండాలు దిగ్విజయంగా పూర్త య్యాయి. ఈ సందర్భంగా పరమేశ్వరయ్య మాట్లాడుతూ అగ్నిగుండాల్లో భారీగా భక్తజనం శివుని జటాజూరం నుండి వీరభద్రుని ఆవిర్భావం, దక్షయజ్ఞానికి ప్రతిరూపం అగ్నిగుండం. ఇందులో భాగంగా అష్టభైరవారాధన ప్రధానము. వీరభద్రస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైనది .ఈ అగ్నిగుండంలో ఎవరైనా నడుస్తారో వారి భీతి భాదలు పోయి సంస్కార దోషములు తొలిగి మనోవాక్కాయ కర్మల నుంచి విముక్తి పొందుతారని భక్తుల విశ్వాసం. భూత ప్రేత పిశాచాది దుష్టశక్తులు నుండి , సమస్త గ్రహ దోషాలు తొలుగుతాయని భక్తుల నమ్మకం. స్వామి వారి





బ్రహ్మోత్సవములలో చివరి ముఖ్యమైన కార్యక్రమము. నేడు సాయంత్రం స్వామివారి గ్రామ పర్యటనతో జాతర బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ అగ్నిగుండంలో ఈవో కిషన్ రావు,ఎలుకతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ , ఎస్ ఐ లు సాయిబాబు, రాజ్ కుమార్ సిబ్బంది భగవాన్ తదితరులతోపాటు ఉపప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్యఅర్చకులు మొగిలిపాలెం రాంబాబు, వీరబద్రీయులు మహేష్ , తిరుపతి, రమేష్, రవి, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు,భక్తులు నడిచి భక్తిని చాటుకున్నారు.



## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 18,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూట్రాఫిక్ రూల్స్ ను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.ఈ ఏడాది జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల భాగంగా రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు,భద్రతా మాసోత్సవాల నిర్వహణలో భాగంగా,ఫిబ్రవరి 14 వరకు ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి రోజు ఒక ఏరియాలో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.ఈ కార్యక్రమం లో డిటిఓ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్‌కి ఎమ్మెల్సీ బీఫామ్ ఇవ్వాలి

**జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ప్రశాంత్**

**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన జాతీయ మాలమహానాడు నాయకులు**



నెల్లికుదురుజనవరి 18 మేజర్ న్యూస్(సూర్య) పార్టీ కోసం కష్టప డుతున్న జాతీయ మాల మహానాడు జాతీయఅధ్యక్షులు అద్దంకి దయాకర్ కిఎమ్మెల్సీ బీఫామ్ ఇవ్వాలనిజాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో కారం ప్రశాంత్ ఆధ్వర్యం లో జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్లమహేష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ టికెట్ నిరాకరించినందుకు నిరసనగా వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల అధ్యక్షు లు ప్రశాంత్ మాట్లాడుతూ అద్దంకి దయాకర్ విషయంలో కాంగ్రెస్ పార్టీనిర్ణయం సరైంది కాదని,పార్టీ కోసం కష్టపడుతూ ప్రజల మధ్య ఉన్న నాయకున్ని విస్మరించడంఎంతవరకుసరైంది అని ప్రశ్నించారు. వెంటనే మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు దయాకర్ కిఎమ్మెల్సీ బీఫామ్ అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో మాల మహానాడు జాతీయ నాయకులుఅశోద భాస్కర్, రాష్ట్రనాయకులు దాసరి ప్రకాష్,జిల్లా నాయకులు కందుకూరి వెంకటాద్రి, బోటిమంచి బిక్షపతి,డివిజన్ అధ్యక్షులు గోడిశాల నవీన్, మండల నాయకులు పత్తి దర్గయ్య,బొడ్డు రవి,బొడ్డు సురేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.